వైభవంగా శివపార్వతుల కల్యాణం

శివపార్వతుల కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్న పురోహితులు

షాద్‌నగర్‌టౌన్, మార్చి 7: షాద్‌నగర్ మున్సిపాలిటీలోని హాజిపల్లిరోడ్డు విజయనగర్‌కాలనీలోని శాస్త్ర లింగేశ్వర వీరాంజనేయ స్వామి దేవాలయంలో గురువారం శివపార్వతుల కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు స్వాతీసంతోష్ సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు బాలగోపాల్, సంతోష్‌కుమార్, మదనగోపాల్, వెంకట్‌రెడ్డి, వెంకట్, ప్రభాకర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, యాదగిరి, నరసింహారెడ్డి, బలవంత్‌రెడ్డి, రాము, రఘుహర, సురేందర్, లింగం పాల్గొన్నారు.

కాశీవిశ్వనాథ స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ఆలయంలో నిర్వహించిన పూజలో పాల్గొన్న భక్తులు

కడ్తాల్, మార్చి 7: మైసిగండి గ్రామంలోని శివాలయ, రామాలయాల్లో కొలువైన కాశీవిశ్వనాథస్వామి వారి బ్రహ్మోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాలను ఆలయ సంప్రదాయం ప్రకారం ఆలయ ప్రధాన అర్చకులు పూజలు నిర్వహించి ప్రారంభించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మొదటి రోజు విఘ్నేశ్వరపూజ, ధ్వజారోహణం, స్వామి వారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్టీ శిరోలీపంతూనాయక్, భక్తులు పూజలు చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు భాస్కర్, అరుణ్‌కుమార్, అర్చక సిబ్బంది యాదగిరిస్వామి, చంద్రయ్య, వెంకటేశ్, శ్రీనివాస్, కృష్ణ భక్తులు పాల్గొన్నారు.

మురుగు సమస్యకు పరిష్కారం

పెద్దఅంబర్‌పేట, మార్చి 7: మున్సిపాలిటీ పరిధి పెద్దఅంబర్‌పేట స్వగృహ కాలనీలోని మురుగు సమస్యకు పరిష్కారం లభించింది. మురుగు రహదారులపై పారుతున్నదని 7వ వార్డు పరిధిలోని కాలనీల ప్రతినిధులు కౌన్సిలర్ దండెం కృష్ణారెడ్డికి విన్నవించారు. స్పందించిన ఆయన రూ.20 లక్షల జనరల్ ఫండ్‌తో స్వగృహ కాలనీలో డ్రైనేజీ పైప్‌లైన్ పనులకు శ్రీకారం చుట్టడంతో సమస్యకు శాశ్వత పరిష్కారం దొరికినట్లైంది. మార్నింగ్ వాక్‌లో భాగంగా కృష్ణారెడ్డి స్థానికులతో కలిసి పనులను పరిశీలించారు. పనులు శరవేగంగా, నాణ్యతగా చేపట్టాలని సూచించారు. ప్రాధాన్యత ప్రకారం కాలనీల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నామని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని చెప్పారు.

కాంగ్రెస్‌తోనే కరెంటు కోతలు

- గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ అధ్యక్షుడు సత్తువెంకటరమణారెడ్డి

ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

ఇబ్రహీంపట్నం, మార్చి 7 : కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రాష్ట్రంలో కరువు, కరెంటుకోత, నీటి ఎద్దడి ఏర్పడ్డాయని గంథాలయ సంస్థ జిల్లా మ్రాజీ అధ్యక్షుడు సత్తు వెంకట రమణారెడ్డి అన్నారు. ఉచితంగా భూములను క్రమబద్ధీకరిస్తామని కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు క్రమబద్ధీకరణ జరపాలని కోరుతూ.. ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంతరెడ్డికి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో పదేండ్లలో బీఆర్ఎస్ పరిపాలనలో ఏనాడు కరవు ఛాయలు కనిపించలేదని, 24గంటల ఉచిత విద్యుత్‌తో పాటు మిషన్‌భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీరు అందించారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోపే కరెంటు కోతలు తీవ్రమయ్యాయని పేర్కొన్నారు. మరోవైపు తాగునీటి కోసం మహిళలు రోడ్లెక్కె పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎన్నికల్లో అధికారం కోసం కాంగ్రెస్‌పార్టీ అనేక హామీలిచ్చిందని, ఏఒక్క హామీని కూడా సరిగ్గా అమలు చేయటంలేదని ఆరోపించారు. ముఖ్యంగా ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌పార్టీ హామీలను తుంగలో తొక్కిందన్నారు. ఫార్మాసిటీపై కూడా నేటికి ఓ స్పష్టత రాకపోవటంతో ఈ ప్రాంత అభివృద్ధి మరింత కుంటుపడుతుందన్నారు. సమావేశంలో ఎంపీపీ కృపేశ్, పార్టీ మండల అధ్యక్షుడు బుగ్గరాములు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఏనుగు భరత్‌రెడ్డి, రమేశ్‌గౌడ్, కిషన్‌గౌడ్, మున్సిపల్ వైస్‌చైర్మన్ ఆకుల యాదగిరి, బీఆర్ఎస్ నాయకులు మహేశ్‌గౌడ్, జంగయ్య, శంకర్, సుధాకర్, యాదయ్య, రాజు, వీరేశ్, రాజ్‌కుమార్, భాస్కర్‌రెడ్డి, జగదీశ్, సురేశ్, గణేశ్, యాదగిరి, శ్రీనివాస్‌రెడ్డి, మహేష్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటి నుంచి
లక్ష్మీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

చేవెళ్లటౌన్, మార్చి 7 : మండల కేంద్రంలోని లక్ష్మీవేంకటేశ్వరాలయ సమీపంలో మహాశివరాత్రి జాతర, బ్రహ్మోత్సవాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. భక్తుల కోర్కెలు తీర్చుతూ ఈ ప్రాంతవాసులకు ఇలవేలుపుగా వేంకటేశ్వర స్వామి నిలిచారు. శివరాత్రిని పురస్కరించుకుని ఆలయాన్ని సుందరంగా అలంకరించారు. స్వామి వారి దర్శనం, భక్తులకు ఇబ్బంది కలుగకుండా ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. నేటి ఉదయం గణపతి పూజ, పుణ్యాహ వాచనం, అభిషేకం, అర్చన, హవనము, మధ్యాహ్నం 1 గంటకు కుంభ పూర్ణాహుతి, తీర్థప్రసాద వితరణ.. సాయంత్రం 4 గంటలకు స్వామి కల్యాణం తదితర కార్యక్రమాలుంటాయి. అదేవిధంగా శనివారం ఉదయం అభిషేకం, అర్చనలు, రాత్రి 10 గంటలకు దోపోత్సవం, అశ్వవాహన సేవ కార్యక్రమాలు జరుగుతాయి. 14వ తేదీ గురువారం అఖండ హారతి ముగింపు వేడుకలను నిర్వహిస్తామని ఈవో నరేందర్ ధర్మకర్త , పూజారులు శ్రీకాంత్, శ్రీపాద్ తెలిపారు.

ధరణి సమస్యల పరిష్కారానికి కృషి

- తహసీల్దార్ గౌతమ్‌కుమార్

మొయినాబాద్, మార్చి 7: ధరణి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని తహసీల్దార్ గౌతమ్‌కుమార్ అన్నారు. ధరణి దరఖాస్తుల పరిశీలనలో భాగంగా గురువారం ఆయన మండలంలోని కనకమామిడి, సజ్జన్‌పల్లి గ్రామాల్లో 58 దరఖాస్తులను.. చందానగర్, ఎన్కేపల్లి గ్రామాల్లో నాయబ్ తహసీల్దార్ వినోద్ 52 దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి చాలామంది రైతులు దరఖాస్తులు పెట్టుకున్నారని స్వయంగా గ్రామాలకెళ్లి దరఖాస్తులు పెట్టుకున్న రైతులతో మాట్లాడి సమస్యలకు కారణాలు తెలుసుకుని పరిశీలిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం అందుబాటులేని రైతులు.. తర్వాత కార్యాలయానికి వచ్చి దరఖాస్తులను పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ వినోద్, ఆర్ఐలు చంద్రమోహన్, రోజా, సీనియర్ అసిస్టెంట్ సురేందర్ పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బంది కలిగించొద్దు

- విద్యుత్ అధికారుల సమీక్షలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

విద్యుత్ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, మార్చి 7 : వేసవికాలం దృష్ట్యా రైతులకు విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు రానివ్వద్దని, రైతుల నుంచి ఫిర్యాదులు వస్తే వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విద్యుత్ అధికారులకు సూచించారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విద్యుత్ అధికారులతో సమావేశాన్ని నిర్వహించి విద్యుత్ సరఫరా తీరు, ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలన్నారు. రైతులు, గృహ వినియోగదారులకు కొత్త కనెక్షన్ల విషయంలో కాలయాపన చేయకుండా, మండలాల్లో ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో గోపయ్య, యాదయ్య, రవీందర్, మాధవరావు, వివిధ మండలాల ఏఈలు పాల్గొన్నారు.

తుర్కయాంజాల్
టీపీవోగా శ్రీనివాస్

తుర్కయాంజాల్, మార్చి 7 : తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పట్టణ ప్రణాళిక విభాగం ఇన్‌చార్జి అధికారిగా ఈ.శ్రీనివాస్‌ను నియమిస్తూ డీటీసీపీ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన వారంలో మూడు రోజులు సోమవారం నుంచి బుధవారం వరకు తుర్కయాంజాల్ మున్సిపాలిటీలో అందుబాటులో ఉంటారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అవినీతి ఆరోపణల నేపథ్యంలో తుర్కయాంజాల్ ఇన్‌చార్జి టీపీవో బాధ్యతలు నిర్వహించిన ఆలీ పాషాను డీటీసీపీకి సరెండర్ చేశారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

చేవెళ్ల రూరల్, మార్చి 7 : మండలంలోని ఆలూర్ గ్రామంలో నిర్మించతల పెట్టిన అయ్యప్ప ఆలయ నిర్మాణానికి దాతలు చేయూతనిస్తున్నారు. గురువారం గ్రామానికి చెందిన కసిరె సత్యనారాయణ అయ్యప్ప ఆలయ నిర్మాణానికి రూ.31 వేల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో ఆలూర్ గ్రామస్తులు, నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు నాణ్యతపై దృష్టి పెట్టాలి

మంచాల, మార్చి 7: రోడ్డు నాణ్యత ప్రమాణాలపై అధికారులు దృష్టి పెట్టాలని ఎంపీటీసీ కావలి శ్రీనివాస్ అన్నారు. ఆరుట్ల గ్రామంలో ఎన్ఆర్ ఈజీఎస్ నిధుల నుంచి రూ. 30లక్షలతో సీసీరోడ్డు పనులను చేపడుతున్నారు. ఆ పనులను ఆయన గురువారం పరిశీలించి మాట్లాడుతూ.. గ్రామాల్లో రోడ్ల అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లక్షలాది రూపాయల నిధులు కేటాయిస్తున్నందున అధికారులు రోడ్డు పనుల నాణ్యతపై దృష్టి పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామస్తులు గుడ్డిమల్ల చంద్రయ్య, ఐలయ్య, సురేశ్, ప్రవీణ్, సికిందర్‌రెడ్డి, రావుల నాగరాజు, పరమేశ్, రాయుడు, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సైన్స్ ఫెయిర్

యాచారం, మార్చి 7 : తక్కళ్లపల్లి తండా సమీపంలో ఉన్న సెయింట్ గ్రిగోరియస్ పబ్లిక్ పాఠశాలలో గురువారం నిర్వహించిన సైన్స్ ఫెయిర్ అట్టహాసంగా జరిగింది. విద్యార్థులు రూపొందించిన నమూనాలు ఆకట్టుకున్నాయి. రోబోట్టిక్స్, చంద్రయాన్, సోలార్ పంప్ తదితర ప్రాజెక్టులు చూపరులను కట్టిపడేశాయి. పిల్లల మనోవికాసానికి సైన్స్ ఫెయిర్లు ఎంతో దోహదపడుతాయని ప్రిన్సిపల్ రేచల్ సూచించారు

మల్లికార్జునస్వామి కల్యాణానికి ఏర్పాట్లు

కడ్తాల్, మార్చి 7: మండల కేంద్రంలో మహాశివరాత్రి ఉత్సవాలకు శివాలయం ముస్తాబైంది. శుక్రవారం రాత్రి ఆలయ ఆవరణంలో నిర్వహించే భ్రమరాంబికామల్లికార్జునస్వామి స్వామి వారి కల్యాణోత్సవానికి నిర్వాహకులు ముమ్మర ఏర్పాట్లు చేశారు. పార్వతీపరమేశ్వర కల్యాణోత్సవం ఏర్పాట్లను గురువారం మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడు సర్వేశ్వర్, గౌరవాధ్యక్షుడు రమేశ్ అయ్యగారు పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి నేతి మల్లేశ్ పాల్గొన్నారు.

ఆమనగల్లు పోలీసుల ఔదార్యం

ఆర్థికసాయం అందజేస్తున్న సీఐ ప్రమోద్‌కుమార్, ఎస్ఐ బాల్‌రామ్ , పోలీస్ సిబ్బంది

ఆమనగల్లు, మార్చి 7: పోలీస్‌స్టేషన్‌లో స్వీపర్‌గా పనిచేస్తున్న వ్యక్తికి పోలీసులు ఆర్థికసాయం చేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. వివరాల్లోకి వెళితే ఆమనగల్లు పోలీస్‌స్టేషన్‌లో పులికంటి రాములు 40 సంవత్సరాలుగా స్వీపర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల అనారోగ్యానికి గురికావడంతో ఓ దవాఖానలో చికిత్స పొందారు. విషయం తెలుసుకున్న సీఐ ప్రమోద్‌కుమార్, ఎస్ఐ బాల్‌రామ్ గురువారం సిబ్బందితో కలిసి రాములు ఇంటికి చేరుకుని పరామర్శించి వారికి రూ.45 వేలు ఆర్థికసాయం అందజేశారు. వారి వెంట పోలీస్ సిబ్బంది లక్ష్మణ్, శివకుమార్, శ్రీశైలం, ప్రతాప్, పుష్పలత, ప్రభాకర్, భాస్కర్ పాల్గొన్నారు.

ఒక్కరోజు ఉపాధ్యాయులుగా..

ఆమనగల్లు, మార్చి 7: ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని వివేకా విద్యాభారతి ఉన్నత పాఠశాలలో గురువారం స్వయం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు బోధించారు. విద్యాశాఖ మంత్రిగా యశస్విని, కలెక్టర్‌గా అక్షిత, జాయింట్ కలెక్టర్‌గా ఐశ్వర్య, ఆర్డీఓగా శృతి, జిల్లా విద్యాధికారిగా ప్రి యాంక, మండల విద్యాధికారిగా అఫ్రిన్ మరికొందరు ఉపాధ్యాయులుగా వ్య వహరించారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టు కున్నాయి. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశా రు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌గా మహ్మద్, కరస్పాండెంట్ శ్రీనివాసులు, అకాడమీ అడ్వైజర్ శర్మ, డైరెక్టర్ శివలింగం, ఉపాధ్యాయులు సాయి, మల్లేశ్, వెంకటేశ్, విజేందర్, ప్రవీణ్, పీఈటీ ఆనంద్, అజ్ర, స్వప్న, రత్నకుమారి, మీనా, స్వాతి, ధనలక్ష్మి, గ్రేసి తదితరులు పాల్గొన్నారు.

వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి

ఇబ్రహీంపట్నం రూరల్, మార్చి 7 : ఆవులు, గేదెలు, దూడలకు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించాలని ఎలిమినేడు పశువైద్యాధికారి సురేశ్‌బాబు అన్నారు. పోల్కంపల్లి, తుర్కగూడ, పోచారం గ్రామాల్లో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. 215 ఆవులు, 185 గేదెలకు టీకాలు వేశారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



ఇబ్రహీంపట్నం : మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఉపాధ్యాయ సంఘం నాయకులు

మొయినాబాద్, మార్చి 7 : మహిళలు విద్యతో పాటు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా అవకాశాలు పొందుతున్నారని కేజీరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ సంయుక్త అన్నారు. చిలుకూరు గ్రామ రెవెన్యూలో ఉన్న అరిస్టాటిల్ పీజీ కళాశాలలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళా అధ్యాపకులు, విద్యార్థినులకు ఆటలపోటీలు ఏర్పాటు చేసి గెలుపొందిన వారికి బహుమతులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక సమాజంలో ఉన్నత విద్యను అభ్యసించి పురుషులతో సమానంగా నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని చెప్పారు. ప్రతి కుటుంబంలో స్త్రీ చదువుకుంటేనే ఆ కుటుంబంలో వెలుగులు నిండుతాయని తెలిపారు. కార్యక్రమంలో పీజీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి, మహిళా అధ్యాపకులు దీప్తి, శ్వేత, సోని, త్రివేణి, పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నంరూరల్ : విద్యా వ్యవస్థను అభివృద్ధి చేయటంలో మహిళా ఉపాధ్యాయుల పాత్ర కీలకమని పీఆర్‌టీయూ నాయకులు సాతిరి రాజిరెడ్డి అన్నారు. మహిళా ఉపాధ్యాయులను ఇబ్రహీంపట్నం బాలికల ఉన్నత పాఠశాలలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయ సంఘం నాయకులు పాల్గొన్నారు.

అవంతి కళాశాలలో..

అబ్దుల్లాపూర్‌మెట్ : మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని జాతీయ రసాయన పరిజ్ఞాన సంస్థ సీనియర్ శాస్త్రవేత్త వత్సలా రాణి అన్నారు. గుంతపల్లి గ్రామంలో ఉన్న అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన మహిళా దినోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు బాగా చదివి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. మహిళలను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల హెచ్ఆర్ డైరెక్టర్ జయప్రద, ప్రిన్సిపాల్స్ రామచంద్రారెడ్డి, వెంకటరెడ్డి, అజ్మీర్‌హుస్సేన్, బాలాజీ, క్యాంపస్ ఇన్‌చార్జి బోసు బాబు, పీఆర్‌వో శ్రీనివాస్‌నాయుడు అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న విద్యార్థుల మాక్ పోలింగ్

షాద్‌నగర్‌టౌన్, మార్చి 7: షాద్‌నగర్ మున్సిపాలిటీలోని పద్మావతికాలనీ జిల్లా పరిషత్ కుంట ఉన్నత పాఠశాలలో గురువారం మాక్ పోలింగ్(నమూనా ఎలక్షన్) కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాలలో 6నుంచి10వ తరగతి చదువుతున్న విద్యార్థులే ఎన్నికల్లో పోటీదారులుగా, ఓటర్లుగా, ఎన్నికల సిబ్బంది, పోలీసులుగా విధులు నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు. విద్యార్థులందరూ క్యూలో నిలబడి ఓటు వేశారు. విద్యార్థులకు ఎన్నికల విధానంపై అవగాహన కల్పించేందుకు ఈ మాక్ పోలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భాగ్యమ్మ తెలిపారు. ఓటు హక్కును ఏ విధంగా ఉపయోగించుకోవాలో వివరించడం జరిగిందన్నారు. పాఠశాల ఆవరణలో నాలుగు పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేయగా, ఇందులో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని ఓట్లు వేశారు. హెడ్ ఆఫ్ స్కూల్ అభ్యర్థులుగా రామ్‌చరణ్‌తేజ, శ్వేత పోటీ చేయగా, ఇందులో శ్వేతపై రామ్‌చరణ్‌తేజ 161 విజయం సాధించగా, కమిటీ సభ్యులుగా అయాన్, కౌశిక్, పూజిత విజయం సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నందివనపర్తి ప్రభుత్వ పాఠశాలలో..

యాచారం: ఓట్లను లెక్కిస్తున్న ఎన్నికల సిబ్బంది

మాక్ పోలింగ్‌లో తమ ఓటును చూపిస్తున్న విద్యార్థినులు

యాచారం : మండలంలోని నందివనపర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులు నిర్వహించిన మాక్ పోలింగ్ (నమూనా ఎలక్షన్) కార్యక్రమం ఎంతగానో ఆకట్టుకున్నది. పాఠాశాలలో గ్రామ పంచాయతీ ఎన్నికల మాక్ పోలింగ్‌ను నిర్వహించారు. ఎన్నికల్లో పోటీదారులుగా, ఎన్నికల సిబ్బందిగా, పోలీసులుగా, జర్నలిస్టులుగా, ఓటర్లుగా విద్యార్థులు అలరించారు. విద్యార్థుల్లో ఎన్నికలపై ప్రత్యక్షంగా అవగాహన కల్పించేందుకు నాలుగు రోజులుగా మాక్ పోలింగ్‌ను నిర్వహించారు. 4న పంచాయతీ నమూనా ఎన్నికల షెడ్యూల్ విడుదల, 5న సర్పంచ్, వార్డు సభ్యుల పోటీదారుల నుంచి దరఖాస్తుల స్వీకరణ, 6న అభ్యర్థుల ఎన్నికల ప్రచారం, 7న ఎన్నికలను నిర్వహించారు. అనంతరం ఎన్నికల ఫలితాలు, విజేతల ఊరేగింపు, సర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం, ఉపసర్పంచ్ ఎన్నిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిదని, 18ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రధానోపాధ్యాయుడు కిషన్‌నాయక్ సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బోజయ్య, పద్మలత, శ్రీలత, మల్లీశ్వరి, వెంకటరెడ్డి, మురళీధర్, పరమేశ్, లక్ష్మణ్ తదితరులున్నారు.

శివరాత్రికి ఆలయాలు ముస్తాబు

పెద్దఅంబర్‌పేట, మార్చి 7 : మహా శివరాత్రిని వైభవంగా నిర్వహించేందుకు శివాలయాలు ముస్తాబయ్యాయి. ప్రత్యేక అభిషేకాల కోసం ఏర్పాట్లు పూర్తయ్యాయి. తెల్లవారుజాము నుంచే అభిషేకాలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని శ్రీలలితా భువనేశ్వరి సమేత చంద్రమౌళీశ్వర దేవాలయ కమిటీ చైర్మన్ మహేందర్ తెలిపారు. శుక్రవారం ఉదయం రుద్ర, నిత్య అభిషేకాలు, సాయంత్రం ఉత్సవ మూర్తుల ఊరేగింపు, పల్లకీ సేవ ఉంటుందని చెప్పారు. రాత్రి 9.30 గంటల తర్వాత పార్వతీ పరమేశ్వరుల కల్యాణం వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని, భక్తులు భారీ సంఖ్యలో తరలిరావాలని కోరారు.

ఉపాధి పనులను వేగవంతం చేస్తాం

నల్లవెల్లిలో ఉపాధి పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో నరేందర్‌రెడ్డి

యాచారం, మార్చి 7 : మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధి పనులను వేగవంతం చేసి కూలీలందరికీ ఉపాధి కల్పిస్తామని ఎంపీడీవో నరేందర్‌రెడ్డి అన్నా రు. గురువారం ఆయన మండలంలోని నల్లవెల్లిలో పర్యటించి గ్రామంలో సాగు తున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని కంపోస్టుయార్డును, అనంతరం పంచాయతీ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పెండింగ్ పనులను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి, ఈజీఎస్ సిబ్బంది ఉన్నారు.

బదిలీ.. ఘన సన్మానం

రాములును సన్మానిస్తున్న ఎంపీపీ అనిత, ఎంపీడీవో ఫారుక్ హుస్సేన్, ఉద్యోగులు

ఆమనగల్లు, మార్చి 7 : ఆమనగల్లు మండల పరిషత్తు కార్యాలయంలో 18 ఏండ్లుగా సబార్డినేట్‌గా విధులు నిర్వహించిన రాములు రికార్డు అసిస్టెంట్‌గా పదోన్నతి పొంది షాబాద్ మండలానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం రాములుకు ఘనంగా వీడ్కోలు పలికాలి. ఎంపీపీ అనిత, ఎంపీడీవో ఫారుక్ హుస్సేన్ , కార్యాలయ ఉద్యోగులు రాములును శాలువాలు, పూలమాలతో సన్మానించారు. మండల పరిషత్తు సూ పరింటెండెంట్ రమేశ్‌నాయక్, పంచాయతీరాజ్ శాఖ ఏఈ కృష్ణయ్య, సీనియర్ అసిస్టెంట్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ రాకేశ్, ఇతర శాఖల ఉద్యోగులు , పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.